మాట్లాడుతున్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు



# కులగణన చరిత్రాత్మకం

## జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

రంగారెడ్డి అర్బన్/శంషాబాద్ రూరల్, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి) : కులగణన చరిత్రలో లిఖించాల్సిన అంశమని జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. సామాజిక ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే జిల్లా సమావేశాన్ని శంషాబాద్‌లోని పద్మావతి ఫంక్షన్‌హాల్లో నిర్వహించారు. సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణలో కులగణన దేశానికే దిక్సూచిగా నిలుస్తుందన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజలు అధికారంలోకి రావాలని, వారికి ప్రాతినిధ్యం పెంచేలా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. నవంబరు 30వరకు ఈ ప్రక్రియ ముగిసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సర్వేలో 85వేల మంది ఎన్యూమరేటర్లు పాల్గొంటున్నారని, వీరికి 5వ తేదీ వరకు శిక్షణ పూర్తవుతుందన్నారు. 56 అంశాలకు సంబంధించిన కోడ్‌లు ఉన్నాయన్నారు. ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. కులగణన చేపట్టాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఎంతో గొప్పదని పేర్కొన్నారు. ఈ ప్రక్రియకు అందరూ సహకరించాలని సూచించారు. డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరిగాలనే కులగణన చేపట్టిందని అన్నారు. దేశంలోనే కులగణన చేపట్టిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలుస్తుందన్నారు. టీజీఆర్‌డీసీ చైర్మన్, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని తెలిపారు. దేశంలో ఏ రాజకీయ పార్టీ తీసుకోని నిర్ణయం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... కులగణనతో సామాజిక అసమానతలు తొలగింపు సాధ్యమని ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం కులగణన అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితాహరినాథ్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు పడాల వెంకటస్వామి, దేప భాస్కర్, సులోచన, భీంభరత్, షాబాద్ దర్శన్, సిద్ధేశ్వర్, గౌరీ సతీష్, ఏనుగు జంగారెడ్డి పాల్గొన్నారు.









# దారంతా మంచు తెరలు

జిల్లాలోని పట్టణాలు, పల్లెలను మంచు దుప్పటి కమ్మేసింది. ఉదయం పది గంటలైనా సూర్యుడు కనిపించలేదు. చలి తీవ్రత పెరగడంతో జనం గజగజ వణికిపోయారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు వెళ్లే మార్గం, శంకర్‌పల్లి ప్రాంతాల్లో శనివారం తెల్లవారుజామున విపరీతంగా మంచు కురిసింది. రహదారులు కనిపించని పరిస్థితి నెలకొనడంతో వాహనదారులు లైట్లు వేసుకొని వెళ్లాల్సి వచ్చింది. గ్రామీణ ప్రాంతాల్లో మంచు అందాలు అలరించాయి. – ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్, రంగారెడ్డి

### జిల్లాలో నేడు

## డీఎస్‌పీ మహా సమ్మేళనం

ఆదిభట్ల, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి) : ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర స్థాయి కార్యకర్తల మహాసమ్మేళనం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జి తులసి గారి రవీందర్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 3వ తేదీ (ఆదివారం) ఆదిభట్ల మున్సిపాలిటీ కొంగర కలాన్‌లోని కల్వకోలు భూపాల్ రెడ్డి గార్డెన్‌లో ఏర్పాటు చేయనున్న ఈ కార్యక్రమానికి డీఎస్‌పీ వ్యవస్థాపకులు విశారధన్ మహారాజ్ ముఖ్య అతిథిగా హాజరై కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తారని తెలిపారు.

### బాధ్యతల స్వీకరణ

## యాచారం సీఐగా నర్సింహారావు



యాచారం, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి) : యాచారం సీఐగా నర్సింహారావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో మహేశ్వరం ట్రాఫిక్‌సీఐగా, హైదరాబాద్ గ్రీన్‌ఫార్మాసిటీ సీఐగా విధులు నిర్వర్తించారు. ఇక్కడ పని చేసిన సీఐ శంకర్‌కుమార్ మహేశ్వరం ట్రాఫిక్ సీఐగా బదిలీపై వెళ్లారు.

## సభ్యత్వ నమోదు

చౌదరిగూడ,నవంబరు2(ఆంధ్రజ్యోతి): కేంద్ర పథకాలు ప్రతీ ఇంటికి అందించడమే లక్ష్యమని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కమ్మరి భూపాలచారి అన్నారు. శనివారం మండల పరిధిలోని జాకారం, గుంజల్‌పహాడ్ గ్రామాల్లో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం దేశాభ్యున్నతికి, రక్షణకు తీసుకుంటున్న సాహసోపేతమైన నిర్ణయాలను చూసి ప్రజలు బీజేపీలో చేరుతున్నారని తెలిపారు. బాబయ్య, కురుమయ్య, మనోహర్‌రెడ్డి, మారుతి, శ్రీశైలం, యాదయ్య, వెంకటేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



కార్గిల్ యుద్ధం జరిగిన ప్రాంతంలో తోటి సైనికులతో భాస్కర్

# తే చల్!



హస్నాబాద్ గ్రామానికి చెందిన సోల్జర్ గోవర్ధన్ గౌడ్

## ఆర్మీలోకి హస్నాబాద్ యువకులు

ఆ పల్లెనిండా భరతమాత ముద్దు బిడ్డలే. వంద మందికి పైగా సైన్యంలో చేరి దేశ సరిహద్దుల్లో విధులు నిర్వర్తిస్తూ మాతృభూమి రుణం తీర్చుకుంటున్నారు. ఒకే కుటుంబం నుంచి ఇద్దరు, ముగ్గురు చొప్పున ఆర్మీలో చేరి దేశభక్తిని చాటుకుంటున్నారు. దేశసేవలో ఉన్న ఆనందం మరెక్కడా లేదని నిరూపిస్తున్నారు. గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తున్న దుద్యాల్ మండలం హస్నాబాద్ గ్రామానికి ఎవరైనా జై కొట్టాల్సిందే.

- గ్రామం నిండా ఆర్మీ జవాన్లే
- దేశ రక్షణలో హస్నాబాద్ యువకులు
- ఒక్కో కుటుంబం నుంచి ఇద్దరు, ముగ్గురు
- వంద మందికిపైగా ఆర్మీలో సేవలు

Sunday Special

కొడంగల్ రూరల్, నవంబరు 2 : నెలల తరబడి కుటుంబాలకు దూరంగా ఉంటూ... మాతృభూమి సేవలో తరించే జవాన్ల త్యాగం వెలకట్టలేనిది. హస్నాబాద్ గ్రామం నుంచి వందకు పైగా ఆర్మీలో చేరి దేశ రక్షణలో నిమగ్నమయ్యారు. గ్రామ యువకులు ఆర్మీలో చేరి ఢిల్లీ, అరుణాచల్‌ప్రదేశ్, జమ్మూకశ్మీర్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, తమిళనాడు, రాజస్థాన్, బెంగళూర్, కోల్‌కతా తదితర ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్నారు. మొదటగా గ్రామానికి చెందిన ఇంతియాజ్ అలీ ఆర్మీలో జవాన్‌గా చేరి దళ కమాండర్ స్థాయికి ఎదిగి 1971లో జరిగిన యుద్ధంలో పాల్గొన్నారు. అనంతరం 1982లో జరిగిన కార్గిల్ యుద్ధ సమయంలో అనుభవమున్న దళ కమాండర్లు కావాల్సి వచ్చింది. దీంతో అప్పటికే ఉద్యోగ విరమణ పొందిన ఇంతియాజ్ అలీ సేవలను ఆర్మీ మళ్లీ వినియోగించుకుంది. ఆయన వృత్తిలో కొనసాగుతూనే

మిగతా 7వ పేజీలో...

# జిల్లాలో 71.95 శాతం అక్షరాస్యత

## అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్

రంగారెడ్డి అర్బన్, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి) : 2011 సెన్సస్ ప్రకారం జిల్లా 71.95 శాతం అక్షరాస్యత కలిగి ఉందని అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్ తెలిపారు. శనివారం విద్యాశాఖ డైరెక్టర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆమె మాట్లాడారు. అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలోని 14 గ్రామపంచాయతీల్లో ఇప్పటికే మ్యాచింగ్, బ్యాచింగ్ చేయడం పూర్తయిందని, 2,341 నిరక్షరాస్యులను గుర్తించామని తెలిపారు. వీరిని అక్షరాస్యులుగా మార్చేందుకు 263 వలంటీర్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు ఆమె చెప్పారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డీఆర్వో సంగీత, డీఈఓ సుశీందర్‌రావు, డీపీవో సురేష్ మోహన్ పాల్గొన్నారు.

# ఇనాం భూమిని దళితులకు కేటాయించాలి



దళితులతో కలిసి ధర్నా చేస్తున్న సీపీఎం నేతలు

కందుకూరు, నవంబరు 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని నేదునూరు రెవెన్యూ పరిధిలోని 154సర్వే నెంబర్‌లో ఉన్న ఇనాం భూమిని దళితులకు కేటాయించే వరకు ఉద్యమిస్తామని సీపీఎం మండల శాఖ కార్యదర్శి బి.శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆ పార్టీ నేదునూరు శాఖ అధ్యక్షుడు మిద్దె యాదయ్య ఆధ్వర్యంలో ఆరవ రోజు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వంటావార్పు చేశారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ.. 154 సర్వే నెంబరులో ఎకరం 34గుంటల ఇనాం భూమి 1954 నుంచి 1993 వరకు గ్రామానికి చెందిన ఇద్దరు దళితుల పేర రెవెన్యూ రికార్డుల్లో వచ్చిందన్నారు. కానీ గ్రామ మాజీ సర్పంచ్ లింగారెడ్డి కుమారుడు వెంకట్‌రెడ్డి రెవెన్యూ రికార్డుల్లో దళిత రైతులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా తన పేరున మార్చుకున్నారని ఆరోపించారు. రెవెన్యూ అధికారులు ఆ భూమిని క్షేత్రస్థాయిలో పరిశీలించి, రికార్డుల్లో దళితుల పేర్లు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు ఏ.కుమార్, నర్సింహ, బి.సురేష్, శ్రీహరి, గణేష్, భిక్షపతి, జగన్, జంగయ్య, మహిళలు పాల్గొన్నారు.

## గట్టిప్పలపల్లిని మండలం చేయాలి

- ఉద్యమం ఉధృతం చేసిన గ్రామస్తులు
- జేఏసీగా ఏర్పడి భారీ ర్యాలీ
- రెండో రోజూ కొనసాగిన నిరాహార దీక్ష
- పాల్గొన్న పార్టీల నేతలు, మహిళలు

7



## చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

- పిల్లల నడవడికపై దృష్టి సారించాలి
- ఆన్‌లైన్ గేమ్స్ జోలికి వెళ్లొద్దు
- సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి
- ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు

8



## ఖాళీ జాగా.. వేసెయ్ చెత్త

- ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలో
- ఎక్కడ పడితే అక్కడ వ్యర్థాల పారబోత
- కంపుకొడుతున్న పరిసరాలు
- విజృంభిస్తున్న దోమలు, ఈగలు

8



# బైక్‌ను ఢీకొట్టిన టిప్పర్

- ప్రమాదంలో అన్నాతమ్ముడు మృతి
- కేశంపేట మండలం లేమామిడి సమీపంలో ఘటన
- మృతులు కొత్తూరు మండలం కొడిచర్ల తండా వాసులు



రాకేష్ నాయక్, రవినాయక్(ఫైల్)

కేశంపేట, నవంబరు 2(ఆంధ్రజ్యోతి) : టిప్పర్-బైక్ ఢీకొనడంతో అన్నదమ్ముళ్లు ఇద్దరూ మృతిచెందిన సంఘటన కేశంపేట మండలం లేమామిడి గ్రామ శివారులో శనివారం సాయంత్రం చోటుచేసుకుంది. గ్రామస్తులు, ఇన్‌స్పెక్టర్ నరహరి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కొత్తూరు మండలం కొడిచర్ల తండాకు చెందిన నేనావత్ బలరాం, చంద్రి దంపతులకు ముగ్గురు కుమారులు. వారిలో రవి నాయక్ (21), రాకేష్ నాయక్(19) ఇటీవల వరి గడ్డిని చుట్టే మిషన్‌ను కొనుగోలు చేశారు. కల్వకుర్తిలో మిషన్‌కు సంబంధించిన దారం తీసుకురావడానికి బైక్‌పై బయలుదేరారు. ఈక్రమంలో కేశంపేట మండల పరిధిలోని బొదునంపల్లి శివారులోని లేమామిడి బ్రిడ్జి వద్ద తలకొండపల్లి నుంచి బాలానగర్ వైపు పలుగు రాయి లోడ్‌తో వెళ్తున్న టిప్పర్ వీరి బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. మృత దేహాలను షాద్‌నగర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రవినాయక్ బీఫార్మసీ, రాకేష్ నాయక్ ఇంటర్ సెకండియర్ చదువుతున్నట్లు స్థానికులు తెలిపారు. ఘటనా స్థలాన్ని కేశంపేట ఇన్‌స్పెక్టర్‌తో పాటు ఎస్సై రాజ్‌కుమార్ పరిశీలించారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## శంషాబాద్ ఎయిర్‌పోర్టులో
# ప్రయాణికుల ఆందోళన

- నలబై ఐదు నిమిషాలైనా బెల్టు వద్దకు రాని లగేజీ
- ఇండిగో ఎయిర్‌లైన్స్ సిబ్బందిపై ప్రయాణికుల ఆగ్రహం

శంషాబాద్ రూరల్, నవంబరు 2(ఆంధ్రజ్యోతి) : లగేజీ విషయమై శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ప్రయాణికులు ఆందోళనకు దిగారు. విశ్వసనీయ సమాచారం మేరకు.. ఢిల్లీ నుంచి వచ్చిన 6ఈ6528 ఇండిగో విమానం శనివారం రాత్రి శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ల్యాండైంది. అనంతరం ప్రయాణికులు తమ లగేజీ తీసుకునేందుకు బెల్టు వద్ద వేచి ఉన్నారు. కానీ, 45 నిమిషాలైన లగేజీ రాకపోవడంతో ప్రయాణికులు ఇండిగో ఎయిర్‌లైన్స్ సిబ్బందిపై మండిపడ్డారు. తాము ఎంతసేపు వేచి ఉండాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎయిర్‌లైన్స్ సిబ్బందికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కాగా, సాంకేతిక కారణాలతోనే విమానంలో నుంచి లగేజీ బయటకు రాలేదని తెలిసింది. కొద్దిసేపటి తర్వాత లగేజీ రావడంతో ప్రయాణికులు వాటిని తీసుకొని వెళ్లినట్లు సమాచారం.

# ఏసీఐ నూతన ప్రెసిడెంట్‌గా ఎస్‌జీకే కిశోర్



ఏసీఐ నూతన ప్రెసిడెంట్‌గా ఎన్నికైన కిశోర్ (కూర్చున్న వ్యక్తుల్లో కుడి నుంచి రెండో వ్యక్తి)

శంషాబాద్ రూరల్, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): ఎయిర్‌పోర్ట్ కౌన్సిల్ ఇంటర్నేషనల్ (ఏసీఐ), ఏషియా పసిఫిక్ అండ్ మిడిల్ ఈస్ట్(ఏసీఐ ఏపీఏసీ అండ్ ఎంఐడీ) నూతన ప్రెసిడెంట్‌గా ఎస్‌జీకే కిశోర్‌ను నియమించినట్లు జీఎంఆర్ అధికారులు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఏసీఐ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మెజారిటీ సభ్యులు కిశోర్‌ను ఎన్నుకున్నట్లు జీఎంఆర్ అధికారులు తెలిపారు. కాగా, కిషోర్ జీఎంఆర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అండ్ చీఫ్ ఇన్నోవేషన్ ఆఫీసర్. తనపై నమ్మకంతో ఏఐసీ ప్రెసిడెంట్‌గా ఎన్నుకున్నందుకు సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా పదవికి న్యాయం చేస్తానని కిషోర్ పేర్కొన్నారు. కాగా, ఆయన 2025 జనవరి ఒకటో తేదీన పదవీ బాధ్యతలు చేపట్టి 2 సంవత్సరాలు కొనసాగనున్నారు. ఏషియా, పసిఫిక్ అండ్ మిడిల్ ఈస్ట్‌లో 47 దేశాల నుంచి 600 మంది ఎయిర్‌పోర్టు ప్రతినిధులు పాల్గొనగా అందులో కిశోర్‌ను ప్రెసిడెంట్‌గా ఎన్నికున్నారని అధికారులు పేర్కొన్నారు. ఏషియా పసిఫిక్ మిడిల్ ఈస్ట్ కార్యాలయం హాంకాంగ్‌లో ఉన్నట్లు పేర్కొన్నారు.

## ఈనెల 08న బ్రహ్మాండమైన విడుదల




ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్

PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | PVR సిటిఆర్ - ముసారాంబాగ్ | INOX అలోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి | INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ | INOX ఎం.పి మాల్ - కాచిగూడ | సినీ ప్లానెట్ - కొంపల్లి
PVR గలేరియా - పంజాగుట్ట | INOX జిఎస్ఎమ్ - మదీనగూడ | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
PVR బికాన్ - హైటెక్‌సిటీ | INOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ | జె.పి.సినిమాస్ - చందానగర్
PVR ఎస్‌ఐ - వరంగల్ | గీతా - నిజామాబాద్ | PVR సినిమాస్ - ఆర్మూర్
శ్రీదేవి - హన్మకొండ | వేణుమాల్ - నిజామాబాద్ | తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - కరీంనగర్ | GHR కాంప్లెక్స్ - కోదాడ | మరియు మీ అభిమాన థియేటర్లలో

NTR CINEMAS




సుదర్శన్ 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.30,2.30,6.00,9.30
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

## SUPER HIT నేడే చూడండి




సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15

శాంతి 70ఎంఎం ఎ/సి - నారాయణగూడ
11.00,2.15,6.00,9.15


అర్జున్ 70ఎంఎం - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30 | భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి 11.30,6.30
కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.30,6.00,9.30 | జ్యోతి 70 - ఆర్.సి.పురం 11.00,2.15,6.00,9.15 | రాజ్యలక్ష్మి 70 - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15

AMB ఎ.ఎం.బి.సినిమాస్ - గచ్చిబౌలి 9.50,1.00,7.10,10.40
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.00,7.40,10.45

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.00,12.05,8.00 | INOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ 11.45,3.20,6.55,10.30 | సినిమాస్ - బాలానగర్ 10.15,4.10,7.35,11.00
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 12.50,7.40 | INOX అలోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 11.35,3.10,6.45,10.20 | సినిమాస్ - చందానగర్ 10.15,4.10,7.35,11.00
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.00,11.45,1.10,4.05,7.35,11.05 | మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.20,1.10,4.15,11.05 | సినీటౌన్ - మియాపూర్ 10.10,4.20,10.50
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 1.00,11.10 | సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.20,12.55,4.15,10.50 | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.10,4.20,10.50
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 10.05,1.50,4.10,7.40,11.10 | మంత్రామాల్ - అత్తాపూర్ 9.30,1.15,7.45,11.20 | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.15,1.30,4.10,7.20,10.35
PVR గలేరియా - పంజాగుట్ట 9.55,1.00,1.30,4.05,7.05,10.35 | సుధా - శాలిబండ 10.00,1.35,11.00 | మూవీటైమ్ - అమీర్‌పేట 10.00,4.30,10.00
PVR బికాన్ - హైటెక్‌సిటీ | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ | ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి

GLOBAL CINEMAS RELEASE

## ఈనెల 08న బ్రహ్మాండమైన విడుదల




## SUPER HIT నేడే చూడండి




సప్తగిరి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.00,6.00,9.00

AMB ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.00,4.25,10.25 కన్నడ: 1.10PM | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.15,4.10,7.25

PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.00,7.45 | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.00,1.35,7.55
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.00,7.25,10.50 | ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.40,1.35,7.30,10.45
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 1.10pm | సినీ ప్లానెట్ - కొంపల్లి 10.35,4.20,7.35
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 10.05,11.00 | సినీస్క్వేర్ - ఉప్పల్ 10.30,1.35,4.30,7.40
PVR గలేరియా - పంజాగుట్ట 10.00,7.25,10.50 | ఏషియన్ రాధిక - కాప్రా 10.40,4.35
PVR బికాన్ - హైటెక్‌సిటీ 11.00,7.45 | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 1.30,7.25
PVR సిటిఆర్ - ఎర్రమంజిల్ 10.00,4.25,11.00 | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.45,7.30
PVR సిటిఆర్ - ముసారాంబాగ్ 10.00,4.10,10.45 | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 4.45pm
PVR ప్రెస్టన్ మాల్ - గచ్చిబౌలి 4.15pm | సినిమాస్ - బాలానగర్ 1.20pm
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 10.00,7.45 | సినిమాస్ - చందానగర్ 1.35pm
PVR ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి 1.15pm | సినీటౌన్ - మియాపూర్ 4.40pm
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 12.20,7.00 | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 4.40pm
INOX ఎం.పి మాల్ - కాచిగూడ 10.30,10.20 | మూవీటైమ్ - అమీర్‌పేట 4.15pm
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 10.00,7.30,10.40 | ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 1.00pm
INOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ 12.15,3.40,7.00 | స్కైమాల్ - సనత్‌నగర్ 4.15pm
INOX అలోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.20,7.40 | టివోలి - సికింద్రాబాద్ 11.00,7.30
మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.00,7.40 | షా షెహన్‌షా - చింతల్ 9.30pm
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.00,7.50 | లక్ష్మీకళ - మూసాపేట్ 11.15,2.30,6.15
మంత్రామాల్ - అత్తాపూర్ 10.10,1.25,7.35 | మూవీమ్యాక్స్ - మౌలాలి 10.45,5.00
సుధా - శాలిబండ 4.20pm | జె.పి.సినిమాస్ - చందానగర్ 10.35,1.30,4.40,7.30
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ | ఇంద్ర నాగేంద్ర కాంప్లెక్స్ - కర్మన్‌ఘాట్ 11.15,6.15
SVC శ్రీలక్ష్మి 70 - కర్మన్‌ఘాట్

GLOBAL CINEMAS RELEASE

## UNANIMOUS DIWALI BLOCKBUSTER




దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.00,9.15

## ఈనెల 07న బ్రహ్మాండమైన విడుదల




శాంతి 70 ఎంఎం - నారాయణగూడ

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | INOX జిఎస్ఎమ్ - మదీనగూడ | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఎ.ఎం.బి - గచ్చిబౌలి | INOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ | సినిమాస్ - బాలానగర్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | INOX అలోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | సినిమాస్ - చందానగర్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి | మంజీరామాల్ - కూకట్‌పల్లి | సినీటౌన్ - మియాపూర్
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ | సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ | మంత్రామాల్ - అత్తాపూర్ | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
PVR గలేరియా - పంజాగుట్ట | సుధా - శాలిబండ | మూవీటైమ్ - అమీర్‌పేట
PVR బికాన్ - హైటెక్‌సిటీ | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ | ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి
PVR సిటిఆర్ - ఎర్రమంజిల్ | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ | స్కైమాల్ - సనత్‌నగర్
PVR సిటిఆర్ - ముసారాంబాగ్ | ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం | టివోలి - సికింద్రాబాద్
PVR ప్రెస్టన్ మాల్ - గచ్చిబౌలి | సినీ ప్లానెట్ - కొంపల్లి | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR అట్రియమ్ - గచ్చిబౌలి | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ | షా షెహన్‌షా - చింతల్
PVR ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి | ఏషియన్ రాధిక - కాప్రా | మూవీమ్యాక్స్ - మౌలాలి
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ | జె.పి.సినిమాస్ - చందానగర్
INOX ఎం.పి మాల్ - కాచిగూడ | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
మరియు మీ అభిమాన థియేటర్లలో

GLOBAL CINEMAS RELEASE

## DIWALI BLOCKBUSTER నేడే చూడండి



సంధ్య 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.00,6.00,9.00

GEETHA FILM DISTRIBUTORS




RAMAKRISHNA GLITTERATI - ABIDS
VENKATARAMANA PADMAVATHI - KACHIGUDA
TARAKARAMA 70MM - KACHIGUDA
SRISAIRAJA MUSHEERABAD | METRO 70MM BAHADURPURA | MEGHA DILSUKHNAGAR
AMB CINEMAS GACHIBOWLI | PRASADS MULTIPLEX NTR GARDENS
PVR INOX: CYBERBAD INORBIT MALL - MADHAPUR | SUJANA FORUM PRISTAGE MALL - KPHB | ICON HI-TECH - MADHAPUR | IRRUM MANZIL | NEXT GALLERIA MALL - PANJAGUTTA | MUSARAMBAGH | CENTRAL MALL - PANJAGUTTA | PRESTON PRIME - GACHIBOWLI | ATRIUM MALL - GACHIBOWLI | R.K.COMPLEX - BANJARAHILLS | PRISM MALL - GACHIBOWLI | GVK ONE - BANJARAHILLS | MP MALL - KACHIGUDA | GSM MALL - MIYAPUR | ASHOKA ONE MALL - KUKATPALLY | SATTVA NECKLACE MALL - KAVADIGUDA
Cinépolis: LULU MALL - KUKATPALLY |MANTRA MALL - ATTAPUR | CCPL - MALKAJGIRI |SUDHA - SHALIBANDA | DSL VIRTUE MALL - UPPAL
ASIAN CINEMAS: MCUBE |CINESQUARE | RADHIKA MJR SQUARE | CINEPLANET | SHIVA GANGA | CINEMART | SHA SHEHANSHA | GPR | JP CINEMAS| LAXMIKALA CINEPRIDE | MUKTA A2 SENSATION CINEMA | SWAPNA - KATEDAN
AAA CINEMAS AMEERPET | APARNA - NALLAGANDLA | TIVOLI
MIRAJ CINEMAS: SHALINI SHIVANI - DILSUKHNAGAR | GEETA - CHANDANAGAR |CINETOWN - MIYAPUR| CENTRAL MALL - BALANAGAR | RAGHAVENDRA - MALKAJGIRI
BVK VIJAYALAXMI | AMR MALL -MOULALI
SKYMALL | PLATINUM GACHIBOWLI AMEERPET

## ఈనెల 08న బ్రహ్మాండమైన విడుదల




లక్ష్మీకళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్

SUCHIN CINEMAS LLP thro NTR Cinemas

## ఈనెల 08న బ్రహ్మాండమైన విడుదల





లక్ష్మీకళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్

ONE MEDIA thro GANESH BHARI 9296509333

## ఈనెల 08న బ్రహ్మాండమైన విడుదల




## RUNNING SUCCESSFULLY




VENKATARAMANA PADMAVATHI - KACHIGUDA
RAMAKRISHNA 70MM - ABIDS
AMB CINEMAS GACHIBOWLI | PRASADS MULTIPLEX NTR GARDENS
PVR INOX: CYBERBAD INORBIT MALL - MADHAPUR | SUJANA FORUM PRISTAGE MALL - KPHB | ICON HI-TECH - MADHAPUR | IRRUM MANZIL | NEXT GALLERIA MALL - PANJAGUTTA | MUSARAMBAGH | CENTRAL MALL - PANJAGUTTA | PRISM MALL - GACHIBOWLI | PRESTON PRIME - GACHIBOWLI | ATRIUM MALL - GACHIBOWLI | R.K.COMPLEX - BANJARAH ILLS | PRISM MALL - GACHIBOWLI | GVK ONE - BANJARAHILLS | MP MALL - KACHIGUDA | GSM MALL - MIYAPUR | ASHOKA ONE MALL - KUKATPALLY | SATTVA NECKLACE MALL - KAVADIGUDA
Cinépolis: MANJEERA LULU MALL - KUKATPALLY | MANTRA MALL - ATTAPUR | CCPL - MALKAJGIRI | SUDHA - SHALIBANDA | DSL VIRTUE MALL - UPPAL
ASIAN CINEMAS: MCUBE |CINESQUARE |RADHIKA MJR SQUARE| CINEPLANET | SHIVA GANGA | JP CINEMAS | CINEMART | LAXMIKALA CINEPRIDE
SHA SHEHANSHA | MUKTA A2 SENSATION - KHAIRTABAD
AAA CINEMAS AMEERPET | APARNA - NALLAGANDLA | TIVOLI
MIRAJ CINEMAS: SHALINI SHIVANI - DILSUKHNAGAR | BALANAGAR GEETHA - CHANDANAGAR | MIYAPUR | RAGHAVENDRA - MALKAJGIRI
AMR -MOULALI | SKYMALL SANATHNAGAR
PLATINUM MOVIE TIME - GACHIBOWLI GOLD SPOT - AMEERPET | SRISAIRAJA 70MM MUSHEERABAD
MEGHA DILSUKHNAGAR | VIMAL 70MM BALANAGAR | METRO 70MM BAHADURPURA

## కార్మిక చట్టాలను కాలరాస్తే సహించం


జెండాను ఆవిష్కరిస్తున్న రామస్వామి, పాల్గొన్న నాయకులు

మొయినాబాద్, నవంబరు 2(ఆంధ్రజ్యోతి):కార్మికులు పోరాటాలతో సాధించుకున్న చట్టాను కాలరాస్తే సహించేది లేదని ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు, జిల్లా అధ్యక్షుడు కె.రామస్వామి అన్నారు. ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవాల్లో భాగంగా శనివారం మొయినాబాద్ మండల పరిధి కేతిరెడ్డిపల్లి స్టేజీ వద్ద ఏర్పాటు చేసిన ఏఐటీయూసీ జండావిష్కరణ కార్యక్రమానికి హాజరైన మాట్లాడారు. కార్మికులకు కనీస వేతనం చెల్లించాలన్నారు. 1920 అక్టోబరు 31న దేశంలో మొదట ఏర్పడిన కార్మిక సంఘం ఏఐటీయూసీ అని తెలిపారు. కార్మికులు కంపెనీల్లో పనిచేస్తూ, మరోపక్క స్వాతంత్ర్య పోరాటం చేశారని గుర్తు చేశారు. బ్రిటిష్ పాలనలో 44 చట్టాలను సాధించుకున్న చరిత్ర ఏఐటీయూసీకే ఉందన్నారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, సీపీఐ మండల కార్యదర్శి కె.శ్రీనివాస్, బీఎంకేయూ జిల్లా అధ్యక్షుడు అంజయ్య, జిల్లా కార్యవర్గ సభ్యుడు శివయ్య, చేవెళ్ల మండల అధ్యక్షుడు శివ, ప్రభాకర్, రాజు, రాములు, అమరేందర్, వెంకటేష్. మాల్లారెడ్డి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

### కార్మికుల హక్కులను విస్మరిస్తున్న బీజేపీ


ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న కార్మిక సంఘాల నాయకులు


చౌదరిగూడ: కార్మికుల సమస్యల పరిష్కారానికి ఏఐటీయూసీ పోరాటం చేస్తుందని, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కార్మిక హక్కులను హరిస్తోందని పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు టంగుటూరి నర్సింహారెడ్డి అన్నారు. శనివారం జిల్లేడ్ చౌదరిగూడ మండలం లాల్‌పహాడ్‌లో ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి వెంకటేష్, బీకేఎంయూ నాయకుడు కృష్ణ, కార్మికులు వీరేష్, రమేష్, గోపాల్, పాండు, పాపయ్య, జంగమ్మ, చంద్రయ్య పాల్గొన్నారు.

### ఎస్ఎంసీ సొంతంగా విద్యార్థులకు భోజనం ఏర్పాటు


విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న సత్యనారాయణరెడ్డి

చేవెళ్ల, నవంబరు 2(ఆంధ్రజ్యోతి): మండల పరిధి దేవుని ఎర్రవల్లిలో ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టారు. స్కూల్‌మేనేజ్‌మెంట్ కమిటీ ఇకపై రోజూ సొంత డబ్బుతో విద్యార్థులకు భోజనాన్ని ఏర్పాటు చేస్తుందని రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యుడు చింపుల సత్యనారాయణరెడ్డి భోజన కార్యక్రమం ప్రారంభం సందర్భంగా తెలిపారు. అక్షయపాత్ర భోజనంతో విద్యార్థులకు పోషకాలు లభించడం లేదన్నారు. దూర ప్రాంతాల్లో ఉదయం వండి పాఠశాలలకు సరఫరా చేస్తున్నారని, ఆ భోజనం రుచిగా ఉండడం లేదన్నారు. విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ ఆలోచించి పిల్లలకు భోజనం ఏర్పాటు చేయడం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ సామ రంగారెడ్డి, కరికే శ్రీనివాస్, అరుణ్‌కుమార్, విఠల్‌రెడ్డి,మల్‌రెడ్డి, మాణిక్యం, ఈశ్వర్, శ్రీనివాస్, రవీందర్, శ్రీపాల్, రాజు, జంగయ్య, రాజిరెడ్డి, రమేశ్, బుచ్చయ్యగౌడ్, శ్యామలయ్య పాల్గొన్నారు.

# తే చల్!


జమ్మూ కశ్మీర్‌లో విధులు నిర్వహిస్తున్న గొల్ల మల్లేశ్

(5వ పేజీ తరువాయి)

తోటి సైనికులకు యుద్ధ నైపుణ్యాలు వివరించి. శిక్షణిచ్చి ప్రభుత్వ మెప్పు పొందారు. అలాగే గ్రామానికి చెందిన మఠంల మహేశ్ 2010లో సుడాన్ దేశంలో ఆరునెలలు జవాన్‌గా పనిచేశాడు. జవాన్ ఎంట్ల కృష్ణ మాజీ రాష్ట్రపతి శంకర్‌దయాల్‌శర్మకు గార్డుగా పని చేశాడు.

**ఒకరిని చూసి మరొకరు ...**

గ్రామంలోని ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు, ముగ్గురు సైన్యంలో చేరి దేశభక్తిని చాటుకుంటున్నారు. బోయిని వెంకటయ్య, బోయిని కృష్ణ, బోయిని సంతోశ్‌కుమార్ ఒకే కుటుంబం నుంచి ఆర్మీలో విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొంది ప్రస్తుతం ఇతర ఉద్యోగాలు చేస్తున్నారు. నాయికోటి హన్మంతు, గొల్ల రాములు, గొల్ల ఆశప్ప, బిజ్జారం రాములు, బోయిని శ్రీనివాస్, బొంగు వెంకటేశ్, ముత్యపుగారి పకీరప్ప కుటుంబాల నుంచి ఇద్దరు చొప్పున సైన్యంలో చేరి విధులు నిర్వహిస్తున్నారు. ఇలా గ్రామ యువకులు ఒకరిని చూసి మరొకరు సైన్యంలో చేరేందుకు ఆసక్తి చుపుతున్నారు.

**దేశ సేవలోనే ఆనందం**

దేశసేవలో ఆనందం ఉందని జవాన్లు అంటున్నారు. హస్నాబాద్ యువకులు. ఉద్యోగ్యం నుంచి సెలవులపై గ్రామానికొస్తే గ్రామస్థులు చూపించే ఆదరణతో తమకు ఎంతో సంతోషం కలుగుతుందని చెబుతున్నారు. దేశ రక్షణలో ఉన్నందుకే ఇంతటి అభిమానం చూపుతున్నారని అంటున్నారు. ఏడాదిలో 90రోజులు కుటుంబ సభ్యులు, స్నేహితులతో గడపడం, మిగతా రోజుల్లో సైన్యంలోని సహచరులే తమ కుటుంబం అనుకుంటామని వారు తెలిపారు.

**యువతకు సదుపాయాలు కల్పించాలి**



ఏటా ఆర్మీలో చేరికలతో మా గ్రామానికి గుర్తింపొచ్చింది. యువతకు గ్రామంలో ప్రత్యేకంగా సదుపాయాలు కల్పిస్తే మరింత మంది ఆర్మీలో చేరే అవకాశముంది. ఇందుకు ప్రభుత్వం స్థానికంగా యువతకు వ్యాయామ పరికరాలు, జిమ్ వంటి ప్రత్యేక వసతులు ఏర్పాటు చేయాలి.

- బి.వెంకటయ్య, రిటైర్డ్ జవాన్, హస్నాబాద్

**సైన్యంలో చేరడం గౌరవంగా భావిస్తాం**



ఆర్మీలో చేరడం గౌరవంగా భావిస్తాం. కుటుంబాన్ని వదిలి వెళ్లడం కొంత కష్టంగా అనిపించినా విధుల్లోకి చేరగానే దేశ సేవలో నిమగ్నమవుతాం. దీంతో అన్నింటినీ మరిచిపోతాం. మా గ్రామం నుంచి ఎంతో మంది ఆర్మీలో చేరడం గర్వంగా ఉంది. గ్రామ వారసత్వంగా భావించి ఆర్మీలో చేరేందుకు యువత ముందుకొస్తున్నారు.

- కకునూరి అశోక్, సైనికుడు, హస్నాబాద్

## మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో త్వరలో

# ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రారంభం

- 50 ఎంబీబీఎస్ సీట్లతో తరగతుల నిర్వహణకు అధికారుల ఏర్పాట్లు
- ఈసీఐఎల్‌లో తాత్కాలిక ప్రైవేట్ భవనం కేటాయింపు


ఈసీఐఎల్‌లో తాత్కాలికంగా ప్రైవేట్ భవనంలో ఏర్పాటు చేస్తున్న కుత్బుల్లాపూర్ ప్రభుత్వ మెడికల్ కాలేజీ

మేడ్చల్ ప్రతినిధి, నవంబరు 2(ఆంధ్రజ్యోతి): మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో త్వరలో మరో ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రారంభం కానుంది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కుత్బుల్లాపూర్ మెడికల్ కాలేజీని తాత్కాలికంగా నగరంలోని ఈసీఐఎల్‌లో ఓ ప్రైవేట్ భవనం ప్రారంభించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. మెడికల్ కాలేజీకి ఎన్ఎంసీ అనుమతి లభించడంతో 2024-25 సంవత్సరానికి సంబంధించి 50 ఎంబీబీఎస్ సీట్లతో అడ్మిషన్ ప్రక్రియ ఇప్పటికే పూర్తి చేశారు. పారిశ్రామిక ప్రాంతమైన మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో ఇప్పటికే రెండు ప్రైవేట్ మెడికల్ కాలేజీలు ఉన్నాయి. తాజాగా మరో ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఏర్పాటుతో జిల్లా ప్రజలకు మరింత మెరుగైన వైద్యసేవలు అందుబాటులో వస్తాయని వైద్య ఆరోగ్య శాఖ అధికారులు పేర్కొంటున్నారు. కొత్త మెడికల్ కాలేజీకి ప్రిన్స్‌పాల్ నియామకంతో పాటు వైద్య విద్య బోధనకు సంబంధించి అవసరమైన అన్ని సదుపాయాలను కల్పించేందుకు ప్రభుత్వం, అధికారులు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకున్నారు. మెడికల్ విభాగాల అధ్యాపకుల నియామకాల ప్రక్రియను పూర్తి చేశారు. ఫర్నిచర్, ల్యాబ్‌లతో సహా మెడికల్ కాలేజీకి కావాల్సిన సర్జికల్ పరికరాలను అధికార యంత్రాంగం సమకూర్చింది. మొదటి ఏడాదిలో 50 ఎంబీబీఎస్ సీట్లతో భర్తీ చేసి క్రమంగా సీట్ల సంఖ్యను పెంచనున్నారు.

**కుత్బుల్లాపూర్‌లో 20 ఎకరాల స్థలం కేటాయింపు**

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాకు మంజూరైన కుత్బుల్లాపూర్ ప్రభుత్వ మెడికల్ కాలేజీకి శాశ్వత భవనాన్ని నిర్మించేందుకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోనే 20 ఎకరాల స్థలాన్ని ప్రభుత్వం కేటాయించింది. ఈ స్థలంలో సత్వరమే పనులు మొదలయ్యేలా సర్కారు చర్యలు ప్రారంభించినప్పటికీ ప్రభుత్వం కేటాయించిన స్థలం వివాదంలో ఉండటంతో పనుల్లో ఆలస్యం నెలకొంది. తాత్కాలికంగా ఈసీఐఎల్‌లోని ఓ ప్రైవేట్ భవనంలో ఈ ఏడాది నుంచి కాలేజీని ప్రారంభించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. ఈ కాలేజీకి అనుబంధంగా మల్కాజిగిరి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఏర్పాటు చేశారు. ఈ ఆస్పత్రి సామర్థ్యాన్ని 70 పడకల నుంచి 220 పడకలకు పెంచారు. వైద్యారోగ్య శాఖ మంత్రి ఆదేశాల మేరకు త్వరలోనే కాలేజీని ప్రారంభిస్తామని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి రఘునందస్వామి తెలిపారు.

## తక్షణమే సర్వే ఏర్పాట్లు పూర్తి చేయండి


వివరాలు తెలుసుకుంటున్న సబ్ కలెక్టర్

తాండూరు, నవంబరు2(ఆంధ్రజ్యోతి): కుల గణన సర్వే విధులకు సంబంధించి అధికారుల అలసత్వంపై సబ్‌కలెక్టర్ ఉమాశంకర్‌ప్రసాద్ అసంతృప్తి వ్యక్తం చేశారు. శనివారం తాండూరు మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. సర్వేకు ఏ విభాగం నుంచి ఎందరిని నియమించారో తెలపాలని అడుగగా అధికారులు స్పష్టమైన వివరాలివ్వలేదు. ఎన్యుమరేటర్లకు బ్లాక్‌లు ఎలా విభజిస్తున్నారో సూపర్‌వైజర్‌ను అడిగారు. తన పరిధిలోని సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. సబ్‌కలెక్టర్ వెంట తహసీల్దార్ తారాసింగ్, మెప్మా పీడీ రవికుమార్, కమిషనర్ విక్రమసింహారెడ్డి, మేనేజర్ నరేందర్‌రెడ్డి ఉన్నారు.

# సామాజిక న్యాయం కోసమే కుల గణన


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

ఆమనగల్లు, నవంబరు 2(ఆంధ్రజ్యోతి): సామాజిక న్యాయం కోసమే రాష్ట్ర ప్రభుత్వం కుల గణన చేపడుతోందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ప్రభుత్వ ఆదాయాన్ని సామాజికవర్గాల వారీగా పంచి పేదల ఆర్థికాభివృద్ధికి బాటలు వేయలన్నదే సీఎం రేవంత్‌రెడ్డి ధ్యేయం అన్నారు. కుల గణన సర్వేపై శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఆమనగల్లు, కల్వకుర్తి, కడ్తాల్, వెల్దండ, మాడ్గుల, తలకొండపల్లి మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. నవంబరు 6 నుంచి 26 వరకు నిర్వహించే కుల గణనపై శ్రేణులకు ఎమ్మెల్యే సూచనలు చేశారు. కుల గణన సమగ్రంగా చేపట్టేలా నాయకులు, కార్యకర్తలు చొరవ తీసుకోవాలన్నారు. ఈ సర్వే దేశానికే రోల్ మోడల్ కానుందని చెప్పారు. సర్వేకు వచ్చే అధికారులకు ప్రజలు సహకరించేలా చూడాలని కోరారు. ఎన్నికల్లో పార్టీ అధినాయకుడు రాహుల్‌గాంధీ కుల గణన చేస్తామని ప్రజలకు మాటిచ్చారని, ఆ మేరకే సీఎం సర్వేకు శ్రీకారం చుట్టారన్నారు. కులగణన అనంతరమే ప్రభుత్వం స్థానిక ఎన్నికలు నిర్వహిస్తుందన్నారు. సమావేశంలో రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్యుడు బాలాజీసింగ్, పీసీసీ మెంబర్ ఆయిళ్ల శ్రీనివాస్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, విజయ్‌కుమార్‌రెడ్డి, సీనియర్ నాయకులు భృంగి ఆనంద్‌కుమార్, కాంగ్రెస్ మండలాల అధ్యక్షులు కిషన్‌రెడ్డి, జగన్, ప్రభాకర్‌రెడ్డి, బిచ్యానాయక్, శ్రీకాంత్‌రెడ్డి, మోతీలాల్, నాయకులు కొండల్‌రెడ్డి, జి.భాస్కర్‌రెడ్డి, చందోజీ, హన్మనాయక్, భగవాన్‌రెడ్డి, వెంకటేశ్, జహంగీర్‌బాబ, అలీ, కృష్ణ, వేణుగోపాల్, ఖాదర్, కృష్ణ, శ్రీశైలం, ఫరీద్, శ్రీకాంత్, బాబ, విజయ్‌రాథోడ్ పాల్గొన్నారు.

## తెలంగాణ-కర్ణాటక సరిహద్దులో సర్వే షురూ

- రెవెన్యూ, అటవీ శాఖల సర్వే
- అటవీ ప్రాంత హద్దుల గుర్తింపు


మ్యాప్ ప్రకారం జాయింట్ సర్వే చేస్తున్న అధికారులు

బషీరాబాద్,నవంబరు2(ఆంధ్రజ్యోతి): తెలంగాణ-కర్ణాటక సరిహద్దు అటవీ భూమి హద్దులను రెవెన్యూ, అటవీ శాఖల అధికారులు శనివారం గుర్తించారు.మైల్వార్ ఫారెస్టు సరిహద్దు తండాల కన్నడిగులు అడవిని ఆక్రమించి సాగు చేసుకుంటున్నారు. 650 ఎకరాలకుపైగా తెలంగాణ అటవీ భూములను కబ్జా చేశారని ఇటీవల రెవెన్యూ అధికారుల సర్వేలో తేలింది. మరోమారు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేస్(డీఐ) శివకుమార్, తాండూరు ఫారెస్ట్ రేంజర్ శ్రీదేవిసరస్వతి, సెక్షన్ అధికారి స్నేహశ్రీ, బీట్ అధికారి మల్లప్ప, సర్వేయర్లు రవి, ప్రభుకుమార్ సర్వే చేశారు. త్వరలోనే కర్ణాటక అధికారులతో కలిసి హద్దులు పాతుతామన్నారు.

**త్వరలో హద్దుల సమస్య పరిష్కారం**

ముఖ్యమంత్రి, మంత్రుల స్థాయిలో తాండూరు ప్రాంత అటవీ భూముల కబ్జాల అంశం చర్చకు రావడం, సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి పట్టుబట్టి రంగంలోకి దిగడంతో సర్వే పనులు చేపట్టారు. కలెక్టర్ నేతృత్వంలో రెవెన్యూ, అటవీ శాఖలు రంగంలోకి దిగాయి. కబ్జాలోని తెలంగాణ అటవీ భూముల స్వాధీనానికి చర్యలు తీసుకుంటున్నారు. రెండు రాష్ట్రాల అధికారులు జాయింట్ సర్వేచేసి రెండు రాష్ట్రాల కలెక్టర్ల నేతృత్వంలో సర్వే మేరకు హద్దులు నిర్ణయిస్తారు.

## ఐకమత్యంతోనే ఆధిపత్యం సాధ్యం



ఉత్సవ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్ అర్బన్, నవంబరు 2(ఆంధ్రజ్యోతి): యాదవులు ఐకమత్యంతో ముందుకు సాగితే ఆధిపత్యం సాధ్యం అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఈ నెల 10న షాద్‌నగర్‌లో నిర్వహించే సదర్ ఉత్సవ పోస్టర్‌ను శనివారం క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఉత్సవ కమిటీ కన్వీనర్ యాదగిరియాదవ్ ఆధ్వర్యంలో సంఘాల ముఖ్య నాయకులందరు హాజరయ్యారు.వారితో ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీకృష్ణుడి వంశానికి చెందిన యాదవులు నీతి, నిజాయితో ఉంటారని, యాదవులను తాను గౌరవిస్తానన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సైతం యాదవులకు రాజకీయావకాశాలు కల్పిస్తూ, సదర్ ఉత్సవాలకు ప్రాధాన్యతనిస్తున్నారని అన్నారు. షాద్‌నగర్‌లోనూ సదర్ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని, అందుకు తన సహకారం ఉంటుందని ఎమ్మెల్యే శంకర్ హామీ ఇచ్చారు.

**శబరిమలకు పాదయాత్రగా బయల్దేరిన భక్తులు**

నందిగామ: నందిగామకు చెందిన అయ్యప్ప భక్తులు శనివారంశబరిమలకు పాదయాత్రగా బయలుదేరారు. స్వాముల పాదయాత్రను ఎమ్మెల్యే శంకర్ ప్రారంభించారు. ఆరుగురి భక్తుల బృందం శబరిమలకు బయల్దేరింది. 41రోజులు నడిచి వెళ్లి శబరిమలలో అయ్యప్పను దర్శించుకుంటామని భక్తులు తెలిపారు. కార్యక్రమంలో కుమార్‌గౌడ్, క్రిష్ణ, చంద్రపాల్‌రెడ్డి, నర్సింలు, వెంకట్‌రెడ్డి, డి.శంకరయ్యాగౌడ్, దేవేందర్ ఉన్నారు.

## హోం గార్డులు పోలీసు శాఖవారే

- వికారాబాద్ ఎస్పీ నారాయణరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ నారాయణరెడ్డి

వికారాబాద్, నవంబరు 2(ఆంధ్రజ్యోతి): హోం గార్డులు కూడా పోలీసు శాఖలో భాగమేనని జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి తెలిపారు. శనివారం ఎస్పీ హోం గార్డులతో దర్బార్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరు సమయ పాలన పాటిస్తూ క్రమశిక్షణతో మెలగాలని, తమ పనిచేసే చోట్ల అంకితభావంతో పనిచేయాలన్నారు. పోలీసు శాఖలో పనిచేసే ప్రతి అధికారి పైస్థాయి నుంచి కింది స్థాయి వరకు కలిసికట్టుగా సమన్వయంతో పనిచేస్తేనే పోలీసు పేరు వస్తుందన్నారు. ఎవరూ కూడా జిల్లా పోలీసు శాఖకు చెడ్డపేరు వచ్చేలా ప్రవర్తించొద్దన్నారు. హోం గార్డుల అధికారులు తెలిపిన సమస్యలపై తన పరిధిలో ఉన్న వాటిని పరిశీలించి వెంటనే పరిష్కరిస్తామన్నారు. ఉన్నతాధికారులు, ప్రభుత్వానికి సంబంధించిన విషయాలను కూడా వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఈ సందర్భంగా హోం గార్డులు సమస్యలతో కూడిన వినతిపత్రం అందించగా ఎస్పీ సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో ఆర్ఐ డేవిడ్, జిల్లా హోం గార్డుల విభాగం ప్రెసిడెంట్ సుధాకర్, తెలంగాణ రాష్ట్ర హోం గార్డ్స్ ఆర్గనైజేషన్ సెక్రెటరీ చాంద్‌పాషా, జిల్లాలోని హోం గార్డ్స్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**ఉద్యమకారులకిచ్చిన హామీలను అమలు చేయాలి**

షాబాద్, నవంబరు 2(ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని బీజేవైఎం స్వచ్ఛ భారత్‌సెల్ రాష్ట్ర కన్వీనర్ రాము ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం షాబాద్‌లో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించడానికి ఒక కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. వారికి గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకొని పదేళ్లు దాటినా నిజమైన ఉద్యమకారులకు ఎలాంటి ఫలాలు దక్కలేదన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో ఉద్యమకారులకు, ఉద్యమ కళాకారులకు 10శాతం కేటాయించాలని, సంక్షేమ బోర్డు, కళాకారుల కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

# దేశంలోనే తొలిసారి కుల గణన

- శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి


మాట్లాడుతున్న మండలి చీఫ్ విప్ మహేందర్‌రెడ్డి

వికారాబాద్, నవంబరు 2(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ ఉదయపూర్ డిక్లరేషన్‌ను అనుసరించి దేశంలోనే తొలిసారి సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో కుల గణన జరుగుతోందని తెలంగాణ శాసన మండలి చీఫ్‌విప్ డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో వికారాబాద్‌లోని సత్యభారతి ఫంక్షన్ హాల్‌లో కుల గణనపై జిల్లా స్థాయి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. అణగారిన వెనుకబడ్డ వర్గాల అభివృద్ధికి, రాబోయే రోజుల్లో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బలహీన వర్గాలకు సరైన ప్రాతినిథ్యాన్ని కల్పించేందుకు సర్వే దోహదపడుతుందన్నారు. గతంలో ఎన్టీరామారావు కాలంలో రాజకీయ పదవుల్లో బీసీలు, బలహీనవర్గాలకు సముచిత స్థానాన్ని కల్పించి వారి గౌరవాన్ని పెంపొందించారన్నారు. అదే దిశగా నేడు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నడుస్తోందన్నారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి రఘువీరారెడ్డి, మునిసిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ సుధాకర్‌రెడ్డి, మునిసిపల్ మాజీ చైర్మన్ సత్యనారాయణ, నాయకులు మహిపాల్‌రెడ్డి, అనంతరెడ్డి, ధారాసింగ్, స్వప్నపరిమల్, ముత్తహర్ షరీఫ్ పాల్గొన్నారు.

## ‘ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డికి మతి భ్రమించింది’


పి.రఘువీరారెడ్డి

ధారూరు, నవంబరు 2(ఆంధ్రజ్యోతి): బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డికి మతి భ్రమించి మాట్లాడుతున్నాడని పీసీసీ ప్రధాన కార్యదర్శి పి.రఘువీరారెడ్డి శనివారం విమర్శించారు. వచ్చే ఏడాది జూన్‌కల్లా సీఎం రేవంత్‌రెడ్డిని కుర్చీ నుంచి దింపేస్తారని మహేశ్వర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఆయన మండిపడ్డారు. బీజేపీ నాయకులకు ఇతర పార్టీల ప్రభుత్వాలను, ముఖ్యమంత్రులను దించడం తప్ప వారికి వేరే ధ్యాసే లేదని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజలతో కాంగ్రెస్ పార్టీకి బలమైన అనుబంధం ఉందని, మరో పదేళ్లపాటు రాష్ట్రంలో అప్రతిహతంగా కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన నిధులను తీసుకురావడం చేతగాని బీజేపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై, సీఎంపై చౌకబారు విమర్శలుచేస్తే ఊరుకునేదిలేదని ఆయన హెచ్చరించారు.

## ‘కుల గణనకు ఉపాధ్యాయుల నియామకం తగదు’

యాచారం, నవంబరు 2(ఆంధ్రజ్యోతి): కుల గణనకు ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులను నియమించడం తగదని, ఉపాధ్యాయులు మధ్యాహ్నం నుంచి కుల గణనకు వెళ్తే విద్యార్థుల చదువుకు ఆటంకం కలుగుతుందని ఎస్‌టీయు రంగారెడ్డి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పుట్టపాక ప్రవీణ్ కుమార్, సత్తు పాండురంగారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. మధ్యాహ్నం వరకు పాఠశాలలు నడిపితే ప్రభుత్వ పాఠశాలలపై ప్రజలకు నమ్మకం సన్నగిల్లుతుందని తెలిపారు. ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులను వయోజన విద్యకు ఉపయోగించడం సరి కాదన్నారు. టీచర్లను బోధనకు తప్ప ఇతర అవసరాలకు ఉపయోగించకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును గమనించాలని ప్రభుత్వానికి సూచించారు. జూన్, జూలై నెలల్లో అడ్మిషన్లు, బదిలీలు, పదోన్నతులు తదితర కారణాలతో బోధనకు తీవ్ర ఆటంకం కలిగిందన్నారు. నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కుల గణన నుంచి ఉపాధ్యాయులను మినహాయించాలని ప్రభుత్వాన్ని వారు కోరారు.

## మూసీ ప్రక్షాళనకు ఐక్యంగా పోరాడాలి



ఘట్‌కేసర్ రూరల్, నవంబరు 2(ఆంధ్రజ్యోతి): మూసీ ప్రక్షాళనకు అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ఉండి పోరాడాలని పర్యావరణవేత్త డాక్టర్ సాయిభాస్కర్‌రెడ్డి అన్నారు. నాగోల్ నుంచి నల్లగొండ జిల్లా అమనబోలు వరకు రెండు రోజుల పాటు చేపట్టిన మూసీ పాదయాత్ర శనివారం మధ్యాహ్నం ప్రతాప్ సింగారం, కొర్రెముల, ఎదులాబాద్ లక్ష్మీనారాయణ చెరువు వద్దకు చేరుకుంది. చెరువులో నీటి పరిశీలించి అనంతరం ఆయన మత్స్యకారులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మూసీ నీటి కంటే జవహర్‌నగర్ డంపింగ్ నుంచి వచ్చే వ్యర్థాలతోనే చెరువుల్లోని నీరు కలుషితమై చేపలు చనిపోతున్నాయని మత్స్యకారులు తెలిపారు. కార్యక్రమంలో పర్యావరణవేత్తలు నవీన్‌కుమార్, సత్యనారాయణ, పద్మ, అరణ్య, గీత, శ్రీశైలం, శంకర్, సుదర్శన్‌రెడ్డి, ధర్మారెడ్డి, పద్మారావు, స్థానికులు పాల్గొన్నారు.

## రైల్వే వంతెన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి


కాంట్రాక్టర్‌తో చర్చిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని

ఘట్‌కేసర్, నవంబరు 2(ఆంధ్రజ్యోతి): ఘట్‌కేసర్‌లోని రైల్వే బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తిచేయాలని ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ కాంట్రాక్టర్‌కు సూచించారు. కొంత కాలంగా వంతెన నిర్మాణ పనులు నిలిచిపోయిన విషయమై ఆమె శనివారం కాంట్రాక్టర్‌ను పిలిపించి వివరాలు తెలుసుకున్నారు. పండుగల నేపథ్యంలో కార్మికులు వారి సొంత రాష్ట్రాలకు వెళ్లినందున పనులు నిలిచాయని కాంట్రాక్టర్ వివరించారు. త్వరలో కార్మికులు రాగానే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఇదిలా ఉండగా, ఘట్‌కేసర్ రైల్వే వంతెన నిర్మాణ పనులు నిలిచిపోవడంపై ఆదివారం ఘట్‌కేసర్ రైల్వే వంతెన నిర్మాణ ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో నిరసనకు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో చైర్‌పర్సన్ కాంట్రాక్టర్‌ను పిలిపించి పనులు త్వరలో ప్రారంభిస్తామని చెప్పించడంపై వంతెన జేఏసీ నాయకులు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆందోళనకు పిలుపునిచ్చిన వెంటనే మంత్రినో, లేక కాంట్రాక్టర్‌నో కలిసి కుంటి సాకులు చెప్పడం కాకుండా పనులు చేపట్టి త్వరగా పూర్తిచేయాలని డిమాండ్ చేశారు.

## పెండింగ్‌లో ఉన్న వేతనాలు ఇవ్వాలి


వినతిపత్రం ఇస్తున్న అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లు

దౌల్తాబాద్, నవంబరు 2(ఆంధ్రజ్యోతి): పెండింగ్‌లో ఉన్న రెండు నెలల వేతనాలను ఇవ్వాలని అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లు కోరారు. ఎంఈవో కార్యాలయంలో శనివారం వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ పాఠశాలల్లో నిరంతరం విధులు నిర్వహిస్తున్న తమకు రెండు నెలల వేతనాలు ఇవ్వలేదన్నారు. సమయానికి వేతనాలు రాక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నామని వాపోయారు. ప్రభుత్వం స్పందించి పెండింగ్‌లో ఉన్న వేతనాలను అందించాలని కోరారు.

### ధారూరు మార్కెట్‌లో బీట్లు

ధారూరు, నవంబరు 2(ఆంధ్రజ్యోతి): ధారూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో శనివారం సాయంత్రం మొక్కజొన్న, సోయాబీన్ పంట ఉత్పత్తులకు బీట్లు నిర్వహించారు. ఈ బీట్లలో మొక్కజొన్న క్వింటాలుకు రూ.2,290 నుంచి రూ.2,480, సోయాబీన్ క్వింటాలు రూ.4వేల నుంచి 4,400 ధర పలికింది. మార్కెట్‌లో 529.5క్వింటాళ్ల మొక్కజొన్న, 30క్వింటాళ్ల సోయాబీన్ క్రయవిక్రయాలు జరిగాయని అధికారులు తెలిపారు.

### కొడంగల్ నర్సింగ్ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం


అడ్మిషన్ పొందుతున్న విద్యార్థినులు

కొడంగల్ రూరల్, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం నూతనంగా కొడంగల్ నియోజక వర్గంలో మంజూరు చేసిన బీఎస్సీ నర్సింగ్ కళాశాలలో అడ్మిషన్లు కొనసాగుతున్నట్లు ప్రిన్సిపాల్ లిల్లీమేరి తెలపారు. కొడంగల్‌లో శనివారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో నర్సింగ్ కళాశాలలో అడ్మిషన్ ప్రక్రియ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడారు. నర్సింగ్ కళాశాలలో మొత్తం 60 సీట్లు ఉన్నట్లు తెలిపారు. శుక్రవారం నుంచి అడ్మిషన్లు కొనసాగుతున్నట్లు వివరించారు. ఒరిజినల్ సర్టిఫికెట్లను వెరిఫై చేసి విద్యార్థులను కళాశాలలో చేర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ సునీత, సిబ్బంది ఉన్నారు.

### ‘గట్టిప్పలపల్లిని మండలంగా ప్రకటించాలి’

తలకొండపల్లి, నవంబరు 2(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని గట్టిప్పలపల్లి గ్రామాన్ని మండలం చేయాలని గ్రామస్తులు పోరాటం ఉధృతం చేశారు. గ్రామస్తులు రాజకీయాలకతీతంగా జేఏసీగా ఏర్పడి శనివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. వివిధ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నేతలు, గ్రామస్తులు, మహిళలు ర్యాలీ నిర్వహించారు. రిలే నిరాహార దీక్ష శనివారం రెండో రోజూ కొనసాగింది. దీక్షలో జేఏసీ చైర్మన్ అశోక్‌గౌడ్, వైస్ చైర్మన్ శరత్‌చంద్ర, ఆంజనేయులు, అనిల్, మల్లేశ్, కృష్ణ, డప్పు కళాకారులు రామకృష్ణయ్య, జంగయ్య పాల్గొన్నారు.


జగదీశ్వర్‌రెడ్డికి మొక్కను బహూకరిస్తున్న సమాజ్‌వాది పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీహరి

## ఆర్డీవోకు ఘన సన్మానం

కందుకూరు, నవంబరు 2(ఆంధ్రజ్యోతి): ఆర్డీవోగా బాధ్యతలు చేపట్టిన ఎస్.జగదీశ్వర్‌రెడ్డిని సమాజ్‌వాదీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కటికాల శ్రీహరి శనివారం ఘనంగా జన్మానించారు. మండల కేంద్రంలోని ఆర్డీవో చాంబర్‌లో ఆ పార్టీ నేతలతో కలిసి సన్మానించారు. డి.యాదగిరి. టి.అంజయ్య తదితరులున్నారు.

## నేడు విద్యుత్ వినియోగదారుల సదస్సు

ఆమనగల్లు/షాబాద్/షాద్‌నగర్, నవంబరు 2(ఆంధ్రజ్యోతి): ఆమనగల్లు పట్టణంలోని విద్యుత్ ఏడీఈ కార్యాలయం ఎదుట ఆదివారం విద్యుత్ వినియోగదారుల సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆమనగల్లు ఏడీఈ బాలకృష్ణ తెలిపారు. ఉదయం పదిన్నర గంటలకు సదస్సు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. శనివారం ఏడీఈ తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆమనగల్లు, కడ్తాల్, మాడ్గుల, తలకొండపల్లి, మండలాల పరిధిలోని గృహ, వ్యాపార, పరిశ్రమల, వ్యవసాయ వినియోగదారులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. సమస్యలపై వినతులు స్వీకరిస్తామన్నారు. సమావేశంలో డివిజన్ పరిధిలోని ఏఈలు శ్రీనివాస్‌రావు, శంకర్, నరేందర్ తదితరులున్నారు. అలాగే విద్యుత్ సమస్యలపై చేవెళ్లలోని సబ్‌స్టేషన్ వద్ద పరిష్కార వేదిక ఏర్పాటు చేసినట్లు షాబాద్ మండల ఏఈ కోటేశ్వర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి అందుబాటులో ఉంటామని తెలిపారు. విద్యుత్తు వినియోగదారుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు అసిస్టెంట్ డివిజినల్ ఇంజనీర్ సత్యనారాయణ తెలిపారు. ఆదివారం ఉదయం షాద్‌నగర్ పట్టణంలోని ఏడీఈ కార్యాలయంలో ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు సదస్సు నిర్వహిస్తున్నామని, విద్యుత్తు సరఫరాపై సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని, వెంటనే పరిష్కరించడానికి షాద్‌నగర్ టౌన్, షాద్‌నగర్ రూరల్ ఏఈలు అందుబాటులో ఉంటారని తెలిపారు.

## ఆర్థిక వివక్ష నిర్మూలనకు 'సమగ్ర కులగణన'

ఆదిభట్ల, నవంబరు 2(ఆంధ్రజ్యోతి): సమాజంలో ఆర్థిక వివక్షను నిర్మూలించి అన్ని వర్గాలను ఒకే చత్రం కిందికి తెచ్చేందుకే సమగ్ర కులగణన కార్యక్రమం చేపడుతున్నట్లు పీసీసీ సభ్యుడు, ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. మున్సిపల్ కేంద్రంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 6నుంచి చేపట్టనున్న సమగ్ర కులగణన కార్యక్రమం విజయవంతం చేయడానికి అన్నివర్గాల ప్రజలను సిద్ధం చేసేందుకు కాంగ్రెస్ శ్రేణులు కృషి చేయాలన్నారు. సమాజంలో నేటికి ఆర్థిక, సామాజిక అసమానతలు తీవ్ర స్థాయిలో ఉన్నాయని, రాజ్యాంగబద్ధంగా అభివృద్ధి ఫలాలు అన్నివర్గాలకు సమానంగా అందాల్సి ఉన్నప్పటికీ.. బడుగు, బలహీన వర్గాలకు అందటం లేదన్నారు. ఈ అంతరాన్ని తొలగించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలోని రాష్ట్ర ప్రభుత్వం కులగణన కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ప్రభుత్వం చిత్త శుద్ధితో చేపట్టే సమగ్ర కులగణన కార్యక్రమాన్ని ప్రతిపక్షాలు వ్యతిరేకించడం సరికాదని, పార్టీలకతీతంగా ప్రజలు సహకరించాలని, కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

# ఖాళీ జాగా.. వేసెయ్ చెత్త

- ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీకి రెండుసార్లు స్వచ్ఛసర్వేక్షన్ అవార్డు
- అయినా మారని ప్రజల తీరు!
- ఖాళీ స్థలాల్లో చెత్త వేయొద్దని సూచించినా ఫలితం లేని వైనం

ఇబ్రహీంపట్నం, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): దినదినాభివృద్ధి చెందుతున్న ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో ఖాళీ జాగా కనిపిస్తేచాలు కొన్నిరోజుల్లోనే చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయి. ఇళ్ల మధ్య ఖాళీ స్థలం ఉందా.. వేయండి చెత్త అనే ధోరణి కనిపిస్తోంది. ఇప్పటికి రెండుసార్లు(2018, 2021) కేంద్ర ప్రభుత్వ స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డులు ఇచ్చినా.. మున్సిపాలిటీలో కొందరు తమ ధోరణి మార్చుకోలేకపోతున్నారు. ఏదైతే ఏమైతదిలే అన్నట్లు ఇంటిపక్కన ఉన్న ఖాళీ స్థలాలను చెత్త కుప్పలుగా మార్చేస్తున్నారు. ఎక్కడ చూసినా ప్లాస్టిక్ కవర్లు కుప్పలు కుప్పలుగా దర్శనమిస్తున్నాయి. అక్కడక్కడ కాలనీల్లో చెట్ల మధ్య చెత్త ఇరుక్కోవడంతో పాటు మురుగుతో కంపు కొడుతోంది. దాంతో ఈగలు, దోమల బెడదకూడా ఎక్కువవుతోంది. మున్సిపాలిటీ చెత్త వాహనాలు బస్తీల్లో తిరుగుతున్నా.. వాటిలో చెత్త వేయకుండా కొందరు ఆరుబయటే వేస్తున్నారు. చెత్త కవర్లను పందులు ఆవాసంగా మార్చుకుంటున్నాయి. 11వ వార్డు బృందావన్ కాలనీ, మార్కెట్ యార్డు వెనక భాగంలో ఈ పరిస్థితి ఎక్కువగా ఉంది. కాగా, మున్సిపాలిటీలో కొత్తగా ఏర్పాటవుతున్న కాలనీల్లో కొందరి నిర్వాకం వల్ల చుట్టుపక్కల జనం నానా ఇబ్బందులు పడాల్సి వస్తోంది.

ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీని సంపూర్ణ పారిశుధ్య పట్టణంగా తీర్చిదిద్దేందుకు అధికారులు ఓవైపు తగు చర్యలకు ఉపక్రమిస్తున్నా ఆశించిన ఫలితాలు చూపలేకపోతున్నాయి. ఇబ్రహీంపట్నం టౌన్‌తోపాటు శేరిగూడ, మల్‌షెట్టిగూడ, సీతారాంపేట్, ఖానాపూర్‌లు ఉండగా 24 వార్డులున్నాయి. ప్రస్తుతం జనాభా సుమారుగా 45 వేలు ఉంటుంది. మొత్తంగా 10 చెత్త ఆటోలు, 5 ట్రాక్టర్ల ద్వారా చెత్తను సేకరించి డంపింగ్ యార్డుకు తరలిస్తున్నారు.


బస్ డిపో పక్కన పేరుకుపోయిన ప్లాస్టిక్ కవర్లు, చెత్త

### ప్లాస్టిక్ కవర్ల వాడకమూ ఎక్కువే..

ప్లాస్టిక్ కవర్ల వాడకం కూడా విరివిగా ఉంది. ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని ప్రచారం కలిస్తున్నా అది ఏ కోశానా అమలుకు నోచుకోవడం లేదు. ప్రతిదీ ప్లాస్టిక్ కవర్లలోనే ప్యాక్‌చేసి ఇస్తున్నారు. బస్తీల్లో రోడ్లపైన ఎక్కడ చూసినా కవర్లు పేరుకుపోతున్నాయి. మున్సిపల్ అధికారులు దాడులు నిర్వహించి జరిమానాలు విధిస్తున్నప్పటికీ వ్యాపారులు, హోటల్ యజమానులు, పండ్ల దుకాణదారులు ఇలా.. ఒకటేమిటి చికెన్, మటన్ వ్యాపారులు అంతా ప్లాస్టిక్ కవర్లు వాడుతూనే ఉన్నారు. ఓ రకంగా స్వచ్ఛ సర్వేక్షన్‌కు ఇది అడ్డంకిగా మారింది!

### చెత్త ఆరుబయట వేస్తే చర్యలు తప్పవు



ఇప్పటికే మున్సిపాలిటీలో ఇంటింటికీ చెత్త బుట్టలు పంపిణీ చేశాం. ఆరుబయట చెత్త పారబోయెద్దని ప్రచారం కల్పించాం. ఇల్లుచ పరిసరాలు శుభ్రంగా ఉంటేనే ఆరోగ్యకరమైన వాతావరణం ఉంటుంది. మున్సిపల్ సిబ్బందితో ఎప్పటికప్పుడు వీధుల్లో కూడా శుభ్రం చేయిస్తున్నాం. సమస్యలుంటే సిబ్బంది లేదా మా దృష్టికి తీసుకురావాలని చెప్పాం. ఆరుబయట చెత్తవేస్తే జరిమానా విధించి చర్యలు తీసుకుంటాం.

\- రవీంద్ర సాగర్, మున్సిపల్ కమిషనర్

## క్రైం కార్నర్

### యువకుడు అదృశ్యం


నాగభూషణ్(ఫైల్)

కందుకూరు, నవంబరు 2(ఆంధ్రజ్యోతి): జీవనోపాధికి వలస వచ్చిన యువకుడు అదృశ్యమైన ఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. బాధిత కుటుంబం, కందుకూరు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు.. వికారాబాద్ జిల్లా, నర్సాపూర్ మండలం, ధారూర్ గ్రామానికి చెందిన కావలి నాగభూషణ్(25) కొన్నేళ్ల క్రితం కందుకూరు మండల కేంద్రానికి వలస వచ్చాడు. మండల కేంద్రంలోని ఎస్‌వీఎస్ వెంచర్ సూపర్‌వైజరుగా పనిచేస్తున్న అతడు అక్టోబరు 29న మండల కేంద్రంలో రామాజీపేటకు వెళ్లే బస్సుఎక్కి వెళ్లాడు. ఆ తర్వాత అతడి ఫోన్ స్విచ్ఛాఫ్ చేశాడు. అప్పటి నుంచి ఇంటికి రాకపోవడంతో అతడి భార్య జ్యోతి శనివారం ఫిర్యాదు చేసింది. ఎస్సై సైదులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

### భూమి హద్దులు చెరిపివేతకు యత్నం.. నలుగురిపై కేసు

ఆదిభట్ల, నవంబరు2(ఆంధ్రజ్యోతి): వ్యవసాయ భూమిలోకి అక్రమంగా ప్రవేశించి హద్దులు చెరిపేసేందుకు యత్నించిన నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసిన ఘటన ఆదిభట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటుచేసుకుంది. ఎస్సై వెంకటేష్ కథనం మేరకు.. కొంగరకలాన్ గ్రామానికి చెందిన వనం శ్రీనివాస్ కొంగరకలాన్ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 40, 60, 63లలో 20 గుంటల భూమిని 09.11.2021న సాటు జ్యోతి వద్ద కొనుగోలు చేశాడు. అయితే, కొంగరకలాన్‌కు చెందిన సాటు వెంకటేష్, సాటు నరేష్, సాటు సురేష్, సాటు సతీష్ అనే వ్యక్తులు సెప్టెంబరు 31న భూమిలోకి అక్రమంగా ప్రవేశించి హద్దురాళ్ల పాతేందుకు ప్రయత్నించారు. విషయం తెలుసుకున్న యాజమాని వనం శ్రీనివాస్ అక్కడికి చేరుకొని వారిని అడ్డుకునేందుకు ప్రయత్నించగా దాడికి పాల్పడ్డారు. ఈమేరకు శ్రీనివాస్ ఫిర్యాదు చేయగా ఆ నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. కాగా, గతంలోనూ వారిపై కేసు నమోదైనట్లు సమాచారం.

### అనుమతి లేకుండా మద్యం విక్రయించొద్దు


కొత్తపేటలోని హోటల్‌లో తనిఖీ చేస్తున్న సీఐ నరహరి

కేశంపేట నవంబరు 2(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని కేశంపేట సీఐ నరహరి హెచ్చరించారు. శనివారం మండల కేంద్రంతోపాటు వేముల్‌నర్వ, కొత్తపేటలో స్పెషల్‌డ్రైవ్ చేపట్టారు. సీఐ మాట్లాడుతూ వాహనచోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనం నడపాలని సూచించారు. గ్రామాలలోని కిరాణా షాపులలో మద్యం విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. హోటల్, కిరాణా షాపులలో సోదాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా హనుమాన్ పల్లకీ సేవ


పల్లకీ సేవలో భక్తులు

షాద్‌నగర్ అర్బన్, నవంబరు 2(ఆంధ్రజ్యోతి): షాద్‌నగర్ పట్టణంలోని చౌటమ్మగుట్ట అంజనేయస్వామి ఆలయంలో శనివారం స్వామి పల్లకీసేవ నిర్వహించారు. ప్రత్యేక పూజల అనంతరం భక్తి, భజన పాటలను పాడుతూ పల్లకీ సేవ నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రధాన అర్చకులు రఘుపతి రావు, రాఘవేంద్రచారి, పట్టణ ప్రముఖులు పి.శ్రీశైలంగౌడ్, జి. వసంతరావు, ఎల్. రఘుగౌడ్, జి. రమేష్, చెట్ల వెంకటేష్, రఘునందన్‌రెడ్డి, శ్రీనివాస్, కిషన్‌నాయక్, రాఘవేందర్, లక్ష్మీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వ్యసనాలకు దూరంగా ఉండాలి


ప్రజలతో మాట్లాడుతున్న ఏసీపీ కేపీవీ రాజు

యాచారం, నవంబరు 2(ఆంధ్రజ్యోతి): యువకులు, విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, గంజాయి, డ్రగ్స్‌కు అలవాటు పడొద్దని ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు సూచించారు. విజబుల్ పోలీసింగ్‌లో కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్ పరిధిలోని నానక్‌నగర్‌లో శనివారం సాయంత్రం పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ప్రతీ ఒక్కరు తమ పిల్లల నడవడికపై దృష్టి సారించాలన్నారు. ఆన్‌లైన్ గేమ్స్ ఆడితే లక్షలాది రూపాయలు కోల్పోతారనే విషయం గమనించాలన్నారు. యువకులు పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని, ఎలాంటి ఇబ్బంది ఉన్నా తమకు కాల్ చేయాలని సూచించారు. గుర్తు తెలియని వ్యక్తులు కనిపిస్తే డయల్ 100కు కాల్ చేయాలన్నారు. బాల్య వివాహాలు చేయడం మంచిది కాదన్నారు. దోపీడీలు, దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సీఐ లిక్కి కృష్ణంరాజు, ఎస్సై తేజంరెడ్డిలు పాల్గొన్నారు.

## అట్టహాసంగా వేంకటేశ్వరాలయం పాలక మండలి ప్రమాణస్వీకారం


ప్రమాణ స్వీకారం చేసిన పవన్‌కుమార్‌రెడ్డి, అమృత, డైరెక్టర్లతో ఎమ్మెల్యే కసిరెడ్డి, తదితరులు

తలకొండపల్లి, నవంబరు2 (ఆంధ్రజ్యోతి ): మండల పరిధిలోని రాంపూర్‌లోని శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయ నూతన పాలకమండలి ప్రమాణస్వీకార కార్యక్రమం శనివారం అట్టహాసంగా జరిగింది. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సభ్యులుగా జిల్లెల పవన్‌కుమార్‌రెడ్డి, కాకి అమృత, ఎం.స్వామిగౌడ్, డి.వెంకటయ్య, టి. యాదయ్య, డి.జంగయ్యలు నియమితులయ్యారు. అర్చకుడు నర్సింహాచారిని ఎక్స్ అఫీషియో మెంబర్‌గా నియమించారు. ప్రమాణ స్వీకారం నేపథ్యంలో దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ ప్రణీత్, ఇన్‌చార్జి ఈవో స్నేహలతల సమక్షంలో ప్రత్యేక సమావేశమై అధ్యక్షుడిగా జిల్లెల పవన్‌కుమార్‌రెడ్డి, వైస్ చైర్మన్ కాకి అమృతను ఎన్నుకున్నారు. ఎమ్మెల్యే, ప్రణీత్‌కుమార్ పాలకమండలితో ప్రమాణ స్వీకారం చేయించారు. రాంపూర్ ఆలయ అభివృద్ధికి ప్రభుత్వ పరంగా రూ.50లక్షలు మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్యుడు బాలాజీసింగ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్‌మూర్తి, రఘురాములు, రమేశ్, అజీమ్, అంబాజీ, విష్ణు, వెంకటేశ్, డోకూరి ప్రభాకర్‌రెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, యాదయ్య, కాకి కృష్ణ, నహీమోద్దిన్, శివ, శ్రవణ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు అండగా ప్రభుత్వం


హాస్టల్ విద్యార్థినీలతో కలిసి సంబురాలు జరుపుకుంటున్న అందె మోహన్

షాద్‌నగర్ అర్బన్, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం పేద విద్యార్థులకు అండగా నిలుస్తున్నదని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మోహన్ తెలిపారు. విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ ఛార్జీలను పెంచడంతో శనివారం స్థానిక సాంఘిక సంక్షేమశాఖ గురుకుల బాలికల వసతి గృహంలో సంబురాలు జరుపుకున్నారు. విద్యార్థులకు స్వీట్లు పంచి, ప్రభుత్వం తీసుకుంటున్న చొరవను వివరించారు. ప్రభుత్వం ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను లెక్కచేయకుండా విద్యార్థుల మెస్, కాస్మోటిక్ ఛార్జీలను పెంచి, విద్యాభివృద్ధికి సహకారం అందిస్తున్నదని అన్నారు. మున్ముందు ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేస్తూ, సంపూర్ణ విద్యాభివృద్ధిని సాధిస్తుందని అందె మోహన్ ధీమా వ్యక్తం చేశారు.

## టీటీడీ మెంబర్ నర్సిరెడ్డికి సన్మానం



నర్సిరెడ్డిని సన్మానిస్తున్న యాదిలాల్, నర్సింహ, సత్యం, కేశంపేట నాయకులు

ఆమనగల్లు/కేశంపేట, నవంబరు2 (ఆంధ్రజ్యోతి): తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యుడిగా నియమితులైన టీడీపీ సీనియర్ నాయకుడు నన్నూరి నర్సిరెడ్డిని ఆమనగల్లు మండల టీడీపీ నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. నగరంలోని ఎన్టీఆర్ ట్రస్టు భవన్‌లో టీడీపీ రాష్ట్ర లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి, కల్వకుర్తి నియోజకవర్గ కోఆర్డినేటర్ అండేకార్ యాదిలాల్ ఆధ్వర్యంలో నర్సిరెడ్డిని కలిసి పూలమాలలు, శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. కార్య క్రమంలో టీడీపీ వాణిజ్య సెల్ రాష్ట్ర కార్యదర్శి కండె సత్యం, టీడీపీ నాగర్‌కర్నూల్ కోశాధికారి అర్థం నర్సింహ, పార్టీ సీనియర్ నాయకులు ఎన్టీ పంచాక్షరి, గాజుల పద్మనాభం తదితరులు ఉన్నారు. అలాగే కేశంపేట మండల నాయకులు నర్సిరెడ్డిని మాజీ వైస్ ఎంపీపీ నర్సింహ యాదవ్ ఆధ్వర్యంలో నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కుమ్మరి మహేష్, అనమోని కృష్ణ, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## తాపీ మేస్త్రీల సంఘం నూతన కార్యవర్గం


కార్యవర్గాన్ని సన్మానిస్తున్న గూడూరు లక్ష్మీనర్సింహరెడ్డి

కడ్తాల్, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి) : కడ్తాల్ గ్రామపంచాయతీ బాలాజీ తాపీ మేస్త్రీ సంఘం నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘ సభ్యులు సమావేశమై తమ సమస్యలపై చర్చించారు. అనంతరం నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కాలె శ్రీరాములు, ఉపాధ్యక్షుడిగా సిద్దిగారి మహేష్, సంఘం సీనియర్ సభ్యులుగా బాలరాజ్, పోతగళ్ల కృష్ణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం కార్యవర్గాన్ని స్థానిక మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీనర్సింహరెడ్డి సత్కరించి అభినందించారు. సంఘం సభ్యులు తాపీ మేస్త్రీ సంఘం సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగా.. పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. నూతన కార్యవర్గం కలిసికట్టుగా పనిచేస్తూ సంఘం అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. రైతు సమన్వయ సమితి మాజీ కోఆర్డినేటర్ మంగళపల్లి నర్సింహ, మాజీ వార్డు సభ్యులు గుగ్గిళ్ల జంగయ్య, రామచంద్రయ్య, తాపీ మేస్త్రీ సభ్యులు మంకి జంగయ్య, రాములు, పారేష్, వీరేష్, నర్సింహ, శేఖర్, అంజయ్య తదితరులున్నారు.

## ఆలయాల నిర్మాణానికి ఎమ్మెల్సీ విరాళం


చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి

నందిగామ, నవంబరు 2(ఆంధ్రజ్యోతి): ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని కడియాలకుంట తండాలో నూతనంగా నిర్మిస్తున్న సంత్ సేవాలాల్ ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి రూ.2.22లక్షల విరాళం అందజేశారు. ఈమేరకు దేవాలయ కమిటీ సభ్యులకు శనివారం నందిగామ మండల పరిధిలోని మొదళ్ళగూడలో గల నవీన్‌రెడ్డి గృహంలో కుటుంబసభ్యులు, సన్నిహితులతో కలసి రూ.2లక్షల22వేల222 చెక్కును అందజేశారు. అదేవిధంగా కొత్తూరు మండల పరిధిలోని మల్లాపూర్ తండాలో నూతనంగా నిర్మిస్తున్న లలితాంబికాదేవి ఆలయానికి రూ.51 వేలు అందజేశారు.

### మాజీ ఎంపీటీసీకి ఎమ్మెల్యే పరామర్శ


పాండును పరామర్శిస్తున్న ఎమ్మెల్యే యాదయ్య

షాబాద్, నవంబరు 2(ఆంధ్రజ్యోతి): తాళ్లపల్లి మాజీ ఎంపీటీసీ, కురుమ సంఘం మండలాధ్యక్షుడు మద్దూరి పాండు తల్లి పోచమ్మ అనారోగ్యంతో శనివారం మృతిచెందారు. స్వగ్రామం తిమ్మారెడ్డి గూడలో పోచమ్మ మృతదేహానికి చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కావలి చంద్రశేఖర్, పలువురు నాయకులు, పలు సంఘాల నాయకులు నివాళులర్పించి, కుటుంబసభ్యులకు సానుభూతి తెలిపారు.

### గోశాలకు పశుగ్రాసం వితరణ


జొన్నకుట్టీ లోడ్‌తో బోలారాం

షాద్‌నగర్ అర్బన్, నవంబరు 2(ఆంధ్రజ్యోతి): షాద్‌నగర్ మున్సిపాలిటీలోని చౌడమ్మగుట్ట ఆవరణలోని శ్రీకృష్ణ గోశాలకు నవదుర్గ ఐరన్ కంపెనీ మేనేజర్ బోలారాం రూ.15వేల విలువ చేసే జొన్నకుట్టీని అందజేశారు. రోజురోజుకు తగ్గిపోతున్న పశుసంపదను పరిరక్షించాలన్న ఆలోచనతోనే తనవంతు సహకారంగా జొన్నకుట్టీని సమకూర్చానని తెలిపారు. గోశాలకు తరచూ పశుగ్రాసాన్నిస్తున్న బోలారాంను ఆలయ అభివృద్ధి కమిటీ కన్వీనర్ పి.శ్రీశైలంగౌడ్ శనివారం అభినందించారు.

### పీహెచ్‌సీలో వైద్య సిబ్బందిని నియమించాలి

మాడ్గుల, నవంబరు 2(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రెగ్యులర్ డాక్టర్‌తో పాటు ఇతర సిబ్బందిని నియమించాలని ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మాజీ ఎంపీటీసీ కొత్త పాండు గౌడ్ కోరారు. ఈమేరకు ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. ప్రస్తుతం పీహెచ్‌సీలో డాక్టర్లు మోహన్, శిల్పాలు విధులు నిర్వహిస్తున్నారని ఆయన చెప్పారు. అయితే, వైద్యాధికారితో పాటు స్టాఫ్ నర్సు, డేటా ఎంట్రీ ఆపరేటర్, వాచ్‌మెన్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి విన్నవించినట్లు పాండు తెలిపారు. ప్రజలు ప్రైవేటుగా వైద్యం చేయించుకొంటున్నారని తెలిపారు.

### స్కావెంజర్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

యాచారం, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో స్కావెంజర్ పోస్టు నియామకం కొరకు ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కేజీబీవీ ప్రిన్సిపాల్ జి.అరుణశ్రీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె శనివారం విలేకరులతో మాట్లాడారు. స్కావెంజర్ పోస్టుకు అభ్యర్థులు 7వ తరగతి పాసైన వారు అర్హులని తెలిపారు. ఈనెల 5వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అభ్యర్థులు పాఠశాలకు నేరుగా వచ్చి దరఖాస్తు చేయాలని ఆమె తెలిపారు.

### సమయానుకూలంగా బస్సులు నడపాలి

యాచారం, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి) : చలికాలం నేపథ్యంలో సాయంత్రం వేళ మండలంలోని వివిధ గ్రామాలకు సకాలంలో బస్సులు నడిపి విద్యార్థులను ఆదుకోవాలని పీఆర్‌జీ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ పి.రవి ఆర్టీసీ ఉన్నతాధికారులను కోరారు. కల్వకుర్తి, ఇబ్రహీంపట్నం, మహేశ్వరం డిపోల అధికారులు ఉదయం, సాయంత్రం వేళ విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా బస్సులు నడిపి ఆదుకోవాలని కోరారు. పల్లెచెల్కతండా, నానక్‌నగర్, తాటిపర్తి, మేడిపల్లి, నల్లవెల్లి, మంతన్‌గౌరెల్లి, చింతపట్ల, చౌదర్‌పల్లి, గున్‌గల్ గ్రామాలకు పాఠశాలల సమయంలో బస్సులు నడపాలని కోరారు.

### బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

తలకొండపల్లి, నవంబరు 2(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని పడకల్‌కు చెందిన నకరమోని పెద్దయ్య అనారోగ్యంతో మృతిచెందాడు. మృతుడి కుటుంబాన్ని శనివారం మాజీ జడ్పీటీసీ వెంకటేశ్ పరామర్శించారు. ఉప్పల చారిటబుల్‌ట్రస్టు ద్వారా రూ.3వేలు సమకూర్చగా, స్థానిక నాయకులు అందజేశారు. నాయకులు శ్రీశైలం, ఎల్లయ్య, జంగయ్య, రమేశ్, అంజయ్య, రవి, విజయ్ కుమార్, యాదయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.